# మాయ మనసు

చంద్ర



"అది కాదు సీతా! నేను ఒక్కణ్ణే అయి పోయానా? నేను పోషించలేనని అది ఆ రామలక్ష్మి, జానకి తల్లి కోపగించుకుని వెళ్ళిపోయిందా? వెళ్ళిపోతూ పోతూ మరీ ఒక్కణ్ణే అయిపోయి ఒంటాడిలా బ్రతుకంతా ఏడుస్తూ గడిపేస్తానేమో నని అనుకుని ఓ కుర్రదాన్ని నా కొదిలి వెళ్ళిపోయింది

"కుగ్రజానకితో కాలం బాగానే జరిగిపోయింది. అ దెదిగినకొద్దీ నా గుండెల మీద బరువూ పెరిగిపోయింది. నాలో అసమర్థతా, మంచితనవూ, వయసు కన్నా ఎక్కువగా పెరిగిపోయినయి. నాలో శక్తిలాగే సంపాదనా తక్కువయిపోయి ... బతికేందుకే బండ చాకిరీ చేస్తూంటె ఈ జానకిపిల్ల మరీ ఎదిగిపోయి పెళ్ళీడకు వొచ్చి కూర్చుంది... ఒక్కణ్ణీ...దానికెవరూ లేరు ... ఒక తాతో, అమ్మమ్మో, అత్తో, మామో, పిన్నో ఎవరో ఒక్కరూ కూడా లేరు. జానకికి అలా ఎవరూ లేకపోవడమూ నా తప్పే...!"

సీతాపతి వింటూ వుండిపోయేడు.

"వీటన్నిటికీ తోడు నాకు ఒంట్లో అనారోగ్యం ... వొచ్చే ఎనభై రూపాయిల్తో ఎట్టా బ్రతకాలో తెలీక అవస్థపడే రోజుల్లో వేల కట్నాలు ఎక్కణ్ణుంచి తేనూ? అందుకే రోజూ పడుకునేముందు దేవుణ్ణోసారి ప్రార్థించడం మొదలెట్టేను. పరిస్థితుల్లో సతమతమయిపోయు ఏ ఒక్కరోజూ కూడా గొంతువిప్పి, గుండెపగిలేలా ఏడ్చి, నాకిది కావాలని భగవంతుణ్ణి అడగనూ లేదు. ప్రతిసారీ — 'బగవంతుడా! నా కెందుకీబాధ! నే నేపాపం ఎరగనే! నే న్పాపినయినా మరి నా కూతురు కేమయిందనీ?? నా శక్తికొద్దీ మిడిల్ స్కూల్ వరకూ చదివించి ఆ తరువాత ఒద్దనుకునీ ... పెళ్ళి చేద్దామనుకుంటే డబ్బుల్లేక ... ఏమిటిది? ఎందుకీ శిక్ష..' అంటూ ఏడ్చాను. కానేం లాభం. వినేందుకు అయన ... ఆ భగవంతుడు కూడా లేడనుకన్నా నాక్షణంలో! అలా ఎందుకనుకున్నావూ అంటే ఏంచెప్పనూ? అలా చెప్పకపోయేందుకు నాబాధలు ఏం తగ్గాయని? అందుకని నాకీ జనంమీద్నా, భగవంతునిమీదా కోపం వొచ్చింది...

"చూడు సీతా... ఆరోజున కూడా నాకెవరూ నిలిచేరుకాదు నాకండ దండగా. కులంలేని పిల్లను చావు వరకూ నావెంట బతికేందుకు తెచ్చుకున్నానని కావల్సినవా రందరూ నన్ను దూరం చేశారు. చదివిన చదువు చాలనుకుని నాదవని వూరులో నిలిచిపోయినప్పుడు ఎవడూ ఆదరించకపోయినా కనీసం సానుభూతయినా చూపకపోయె. నే జ్జేసిన ఆదర్శ్యప్పునికి హార్షించక అసహ్యించుకుంటున్నా ఇంతకాలం, ఈ ఇరవయ్యేళ్ళుగా శవంలా ఈ వూరులో బతికేను. కానేం లాభం...

"ఇహానుంచీ ఆ బ్రతుకూ బ్రతకనీయకుండా చేసింది జానకి!"

—అంతవరకూ వొచ్చి రవణయ్య ఇక చెప్పలేకపోయాడు కళ్ళల్లో నీళ్ళ

సుళ్ళు తిరిగేయి. తలొంచుకు కండువాతో కన్నీళ్ళద్దుకున్నాడు.

సీతాపతి కేం చేయాలో తోచింది కాదు. లేచివెళ్ళి తను వెళ్ళాల్సిన ఊరికి టికెట్టు తెచ్చుకున్నాడు. వొచ్చి రవణయ్యకి ప్రక్కన కూర్చోగానే, రవణయ్య మిత్రుడికేసి చూసి చిన్నగా నవ్వి, "ఆ తరవాత ఏం జరిగిందనీ?? ఏమీ జరగలేదు! చాలా చిన్న విషయమే జరిగిపోయింది," అని ప్రారంభించాడు.

"నాకు చిన్నగా అనిపించిన విషయమే చాలా పెద్దదై పోయిందీ ఊళ్లో జనానికి. మూడు నెలల క్రితం మామూలుగా నేను రోజూలాగే స్కూలు కెళ్ళేను. కాస్సేపటికి హెడ్ మాస్టర్ గారు తన గదిలోకి పిలిచి అడిగేడు—

"'మీజానకి నువ్వు స్కూలు కొచ్చే టప్పటికి ఇంటోనే వుందా?' అని

"'ఔ' నన్నాను.

"కాదని వాదించి అసహ్యంగా చెప్పేడు – 'నీ కూతురు దాన్తల్లిలాగే ఎవడితోనో లేచిపోయిం,' దని.

"—సుబ్బరాజుగాడి మాటలు విని కోపం వచ్చింది, ఏం మాట్లాడానో తెలీలేదు.

"'ఏం నీకెందుకూ? అదెవడితో లేచి పోతోందో నీ కెందుకూ?? వాణ్ణి కొడుకా? అది లేచిపోగానే గౌరవం తగ్గిపోయిందా? అదీ గిదీ ... తల్లీ గిల్లీ ... అంటున్నావు – నోరు మూసుకుని నీ హెడ్ మాస్టర్ గిరీ వెలగ బెట్టుకో...నే న్నీదగ్గ రెంత పనిజేసినా నీమనిషిని కాదని గుర్తెట్టుకో,' అని వెనక్కి తిరిగొచ్చా.


"నా వెనకాల సుబ్బరాజుగాడి నవ్వు ఇంకావుంది! దాన్తోపాటు ఊరంతా ఏకమైనన్నింకా ఎక్కి రిస్తూనేవుంది. అయినా నా కేంభయం? నే నెందుకు జడవాలి? దేనికోసం జంకాలి? 'వాడికూతురు ఎందుకు పెళ్ళిచేసుకుందో, నాకూతురూఅందుకే లేచిపోయింది!' అని అప్పట్లో అనుకుని, ఏమిటో తెలీని ధైర్యంగా ఇంటి కెళ్ళి గుమ్మంలో అడుగెట్టంగానే... పడిపోతున్న పెంకుటిల్లు చేరుకోగానే గుండె బరువెక్కింది.

"జానకి లేచిపోయిం దనగానే నా పరువూ ప్రతిష్ఠా పోయిందన్నా రంతా.

"ఇంతకాలం ఆ పాతింట్లో పరువుగా బ్రతికిన నేను ఆరోజునించీ పరువు ప్రతిష్ఠ ల్లేకుండా బ్రతకాల్సి వొచ్చి నందుకు ఏడిచా! గుండె బాదుకున్నా. ఇక దేనికనీ... ఎందుకనీ...ఎవరికోస మీ బ్రతుకనుకుని చద్దామనుకున్నా..!!

"వీడి అసమర్థత జూసే వీన్కూతురు లేచిపోయిందనీ అన్నారు – జనం!

"పోయిన పరువులా నాలోంచి మంచితనవూ పోయిం" దనుకున్నారు.




కాని పోలా ! నాలో ఇన్నాళ్ళుగా ఉండి బలిసిపోయినమంచితనం పోలేదు. నా పరువుప్రతిష్ఠని ఉంచిందీ, తీసేసుకున్నదీకూడా ఈ సంఘమే. అది సంఘంసొత్తు. అది ఉందంటే ఉంటుంది, లేదంటే ఉండ వీ పరువూప్రతిష్ఠా

"జానకిగూర్చి ఆలోచనలు నాదగ్గర చాలాకాలం వున్నాయి !

"పెళ్ళి మూణ్ణెల్లవవస్తున్నా ఒక్క ఉత్తరమ్ముక్క కూడా రాసిందికాదు జానకి. మొదట్లో అదేమయినా జాబు వస్తుందేమోనని ఎదురుచూశాను; కాని లాభంలేకపోయింది. మొదట్లో జానకి లేనిఇంట్లో బ్రతకలేకపోయేను...కానీ, తరువాత్తరువాత బాగా అలవాటయిపోయింది. వంట చేసుకోటం, స్కూలుకెళ్లటం, తీరిగ్గా చదూకోటం అలవాటయిపోయి బ్రతు గ్గడుస్తోంది.

"నేనంటే జనానికి అసహ్యం కలుగుతున్నకొద్దీ నాలో జానకిగూర్చి ఆలోచనలు పెరిగిపోయేయి.

"తరువాతోరోజున స్కూల్లో నర్సిహ్మంపంతులు కలిసి అలా బయటికి తోటవెంపుకి తీసికెళ్ళి –

" 'చూడూ రవణయ్యా! మొన్న నీ మద్దినే నేనలా పట్నంకెసి వెళ్ళాల్సివొచ్చింది. అప్పుడు వెళ్ళినప్పుడు ఓరోజున బజార్లో ఎవరో ఓ మగాడితో మీజానకూ్కతురు కనిపించింది. ఎంత లేచిపోయినాకూడా కొంత గౌరవమూ అదీ మిగిలేవుంటాయి. లేచిపోయింది నారిగాడితోనూ...తిరుగుతున్నది శంకరంగాడితోనూ...వుంటు

న్నది మధుసూదనంగాడితోనూ అంటే ఏం బావుంటుంది. ఆఁ...ఏదో నచ్చి నాడితో కాలం వెళ్ళబుచ్చుతోందంటే సరిపుచ్చుకోవచ్చు. కా నిదేం తెగులు, బజార్లుపట్టుకు తిరగడం...' అన్నాడు ముఖం చిట్లించుకుని.

"నర్సిహ్మాం పంతు లెప్పిన విష యాలు నాకు బాధ కలిగించలేదు .. జానకి లేచిపోనప్పట్నుంచీ నాలో బాధకూడా పోయింది. అదంటే ఏమిటో నా కిప్పుడు తెలీదు. అలో చించటం అంతకంటే మరిచి పొయ్యాను...కేవలం బ్రతుకు తున్నాను. ఆఁ...ఒకటిమటుకు నిజంరా సీతా...! ఆలోచనలు మానేయక ముందు ఒకటి నిశ్చయంగా నిశ్చ యించుకున్నాను.

"జానకి బ్రతు కిట్లా బజారుపాలవు ద్దని ఊహించేను. లేవదీసుకుపోయిన వాడు డబ్బూ, ఓపికా ఉన్నంతకాలం సుఖాన్ననుభవించి జానకిని తరువాత తన్ని తగిలేస్తాడనీ...తను పవిత్రంగా వాణ్ణి యిష్టపడి భర్తగా ఎంచుకుని వెంటవచ్చినందుకు తనను వాడు మోస గించాడనీ, బాధపడి - యిక తనకు చావే గత్యంతరమని నిర్ణయించు కుంటుందనీ ... ఆలోచించేను...

"చచ్చేందుకు ముందర తనని, ఎన్ని కష్టాలకో, ఎన్ని బాధలకో ఓర్చి, యింత కాలం పెంచిన తండ్రిని...నన్ను - నూసేందుకు వొస్తుందనీ ఊహించేను.. అట్లా అనుకున్న రోజునుంచీ ఈ స్టేష నుకు రావటం నేర్చుకున్నాను. ప్రతి రైలూ వొచ్చే వేళకి ఈ బెంచీమీద కూర్చోవటం నా కలవాటయింది. కా నేంలాభం...ఇన్ని రోజులుగా నేను ఇక్కడికి వొస్తున్నా అదిమటుకు వెనక్కితిరిగి నాకోసం, చచ్చేముందర, యిక్కడికి రాలేదు...


"రాకపోవడానికి కారణం ఊహిస్తే భయం కలుగుతూవుంటుంది నాకు... నే ననుకున్నట్టుగా మొహం చూపడం యిష్టంలేక చచ్చిందేమోనని! కాని...

"కాని...సీతా! అది చావదురా! నాకు తెలుసు. అది చేసే పనులూ తెలుసు...అది తిరిగొస్తుంది...అదట్లా తిరిగి పశ్చాత్తాపంతో వొచ్చినప్పుడు ఏంచేస్తానో తెలుసురా సీతా!? అంద రిలా తిట్టీ కొట్టీ పంపక, కన్నతండ్రి లాగే ఆదరిస్తా! ఎవరేమనుకున్నాసరే! అది ఎప్పటికీ నాకూతురే! నే స్దాని తండ్రినే! ఇంకోడికోసం నే నెప్పుడూ బ్రతకలేదు... నాకోసం నేను నిలి చేను...నా ఆదర్శంకోసం బ్రతికేను... బ్రతుకుతానుకూడా!" రవణయ్య సీతాపతిని కుదుపుతూ అన్నాడు.

సీతాపతి ఆశ్చర్యంగా, "రవణా! నీ జీవితంలో ఇన్ని మలుపు లుంటా యని నే నెన్నడూ అనుకోలేదు. ఆశ్చర్యం ఏమిటంటే, నువ్వు జానకిని

ఇప్పటికీ సమర్థించుకుంటూ మళ్ళీ కూతురుగా స్వీకరించేందుకు సిద్ధంగ వున్నావంటే.. అది నీ మంచితనం. లోక మనుకున్నట్టుగా నువు అన్నీ కోల్పోయినా, నీలో యింకా మంచితనం వుంది. నువు అందరిలా మనిషివి కాదు రవణా! నీకు ఇంతకాలంవూ ఏమీ సాయం చేయనందుకూ, ఇప్పుడు నీకు మిత్రుణ్ణని చెప్పుకుందుకూ సిగ్గుపడుతున్నాను," అన్నాడు.

రవణయ్య ఓక్షణం కళ్లు మూసుకున్నాడు. నీళ్ళు నిండిన కళ్ళని తెరుస్తూ – "చూడు సీతా! ఇన్నాళ్ళకైనా నువు కనిపించి నా కో స్నేహితు డున్నాడనే సంతృప్తిని కలిగించావు. నాకంతకన్నా కావలిసింది మరేమీ లేదు. నాకు జీవితంలో ఇంక కావలిసింది ఇందటూ ఏమీలేదు. ఆ



అవసరమూ లేదు. అలా ఏదయినా అవసరం వొచ్చినప్పుడు నీ కోసం తప్ప కుండా వొస్తాను," అన్నాడు.

సాయంత్రం అందంగా వుంది!

ప్లాట్ ఫారం కోలాహలంగా వుంది!!

దూరాన సిగ్నల్ వాలివుంది. దూరంగా రైలు వొస్తూ కనిపించింది!!!

— సీతాపతి ఏమీ మాట్లాడలేదు. అసలు ఏం మాట్లాడాలో తెలీలేదు.

దూరంగా వొస్తూన్న రైలుని చూసి జనం ముస్తాబయ్యేరు. గోల, లోకంలో పాపంలా పెరిగిపోయింది.

— అయినా సీతాపతికి ఏం మాట్లాడాలో తోచలేదు. చివరికి — "రవణా! వెళ్ళొస్తా. ఈసారి కన్పించినప్పుడు నవ్వుతూ నీ యింటికి ఆహ్వానించాలి. నీ యింట్లో, నీలో మంచితనంలా జానకీ వెలగాలి. లేకపోతే నే నూరుకోను. జానకొస్తే నే నడిగానని చెప్పు," అన్నాడు.

ఆసరికి రైలు ప్లాట్ ఫారమ్మీదకు వొచ్చి ఆగింది.

సీతాపతి రవణయ్య ఏం మాట్లాడాడో వినుపించుకోకుండానే జనంలో కలిసిపొయ్యాడు.

రవణయ్య వేదాంతంగా నవ్వుకుని మెల్లిగా లేచి కండువాతో మొహం తుడుచుకుని ఓసారి రైల్లోంచి దిగుతూన్న జనాన్ని చూశాడు. వెదుకుతూన్న కళ్ళు ఓచోట నిలిచిపోయినయి!

కనిపించింది కనిపించనట్టుగా అనిపించింది!

కళ్ళు టపటపలాడించాడు!

మూడు పెట్టెల కావల జానకి కిటికీ ప్రక్కన గుండెలనిండుగా కొంగుకప్పుకునినుంచునివుంది — ఎవరినో వెదుకుతూన్న దానిలా వుంది. రమణయ్య చరచరా నడిచివెళ్ళి —

"అమ్మా! జానకీ!!" అన్నాడు.

తండ్రిని చూసిన జానకికినోట మాట రాలేదు. కళ్ళల్లో నీళ్ళుతిరిగినయ్యి. దుఃఖం పొర్లుకువొచ్చింది.

"నాన్నా!" అంటూ తండ్రికాళ్ళ మీద వాలిపోయింది.

"తెలుసునమ్మా తెలుసు! నాకంతా తెలుసు!! నువు తప్పకుండా తిరిగొస్తావని తెలుసు! అబ్బ! నాకెంత సంతోషంగా వుందీ? ఈ సంతోషంతో నా గుండె ఆగిపోతే ఎంత బావుణ్ణు! ఇంత ఆనందాన్ని జీవితంలో ఎప్పుడూ భరించలేదు. దీన్ని నేన అనుభవించలేను. వొద్దు...నాకింత ఆనందం వొద్దు..."

"నాన్నా!" ఉలిక్కిపడి అన్నది జానకి.

"లేదమ్మా లేదు...నేను అలా అనుకోగానే చావు దగ్గరకొస్తే ఇప్పుడీవేళ నీ కిట్లా కనిపించేవాణ్ణి కాదమ్మా జానకీ! నాకిప్పుడే చావు




రాదులే అమ్మా! ఇంతా చేసినవాణ్ణి చివరిదికూడా చేయొద్దూ? అది కాదమ్మా జానకీ! నీకోసం ఎంతగా ఏడిచానో నీకు తెలీదు ఎన్ని కష్టాలు పడ్డానో తల్లీ!!"

"నాన్నా! నేను చేసిన పనికి నన్ను క్షమించరూ?"

"లేదమ్మా లేదు, అంత మాటనకు చేసినపనికి నువ్వే పశ్చాత్తాపంతో కుంగిపోతున్నందుకు నేనే నిన్ను ఏమీ అనకూడదు తల్లీ!"

"నాన్నా!"

"చూడు తల్లీ! ఎంత చిక్కిపోయావో...నీ కేం తెలుస్తుంది నాబాధ? నీకోసం నే నేమయ్యానో నాకే తెలియడంలేదు నువ్వు లేచిపోయినందుకు లోకులు నన్ను ఎంత లేనిమాటలన్నారో నీకు తెలీదమ్మా! నీ తల్లి లేచిపోయిందే నట...నువ్వూ దాని కూతురివే గనక నువ్వూ లేచిపోయావట అసలు మీది లేచిపోయే కులంట లేచిపోయింది చాలక సిగ్గొదిలి పట్నంలో బజార్లంట నలుగురినీ వెంటేసుకు తిరిగినావట వాళ్ళనే ప్ర మాటా సూదుల్లా నా జీతాన్ని పొడుస్తున్నాయి అయినా.. అవన్నీ సహిస్తూ నేవున్నాను ఎందుకో తెలుసామ్మా జానకీ...! నీ కోసం ! నువ్వు...నువ్వు తప్పకుండా నాకోసం తిరిగొస్తావని తెలుసు అందు చూడు ... నీకోసం మూణ్ణెళ్ళుగా స్టేషనుకు ప్రతి రైలుకీ వొస్తున్నాను .."

"నాన్నా!" జానకి బాధతో

ులికలు తిరిగిపోతూ దుఃఖా న్నాపు ందికి కొంగడ్డం పెట్టుకుంది.

"లేదమ్మా లేదు... ఏడవకు ! నే ంతా చేసింది నీఏడుపు చూట్టానికా?? ోకు లట్లా అన్నారని నేను ఏడిచానా? చ్చానా?? వాళ్ళ మొహంమీద ొట్టేందుకు నిన్ను మళ్ళీ నాదగ్గరే ంచుకుంటా ! చూస్తానుగా ఎవ డేం డ్డొస్తాడో??" రవణయ్య వణుకు ాన్న చేతుల్తో జానకి భుజం తడుతూ గ్గరికి లాక్కున్నాడు.

"అదికాదు నాన్నా !..." అంది ానకి.

జానకి మాటల కడ్డొస్తూ "ఏది ాదమ్మా... ఇంక నివ్వేమీ దిగులు ొద్దు. మనల్ని ఎవ డేమీ చేయలేదు. నారాయణగాడు నిన్నొదిలితే ంపేమీ మునగలేదు. వాడి తాత ంటివాణ్ణి వెదుకుతాను గాని, మ్మా !..." అన్నాడు రవణయ్య.

"కాదు నాన్నా ! వారు నన్ను ొదిలేయలేదండీ ! మిమ్మల్ని తీసుకు మ్మని పంపారు నాన్నా !" అంది నకి కన్నీరు తుడుచుకుంటూ.

రవణయ్య స్తంభించిపోయేడు. ండె ఆగిపోయిందనుకున్నాడు. తన దడు నెవరో గుప్పిట్లోకి తీసుకుని ుపుతున్నట్లయింది. తన్నెవరో ఇనుప ట్రాల్లోకి తోసేసి పగలబడి నవ్వు తున్న ట్లనిపించింది. ఏదో తెలీనిబాధ తనని ఊపేస్తున్నట్లు అనిపించింది.

"ఆఁ" అన్నాడు

"అవున్నాన్నా ! ఆయన చాలా మంచివారు. వారు పోయిన్నెలే మిమ్మల్ని తీసుకురమ్మని అన్నారు... నాకే వీలుకాలేదు !" అంది జానకి.

రవణయ్య భృకుటి ముడుచుకుంది. ముఖంలో చెమట పట్టింది. మనిషిలో వణుకు వొచ్చింది.

"పోయిన్నెలే వొచ్చేదానివా?? మంచిపని చేశావ్. ఇప్పుడూ రాకుండా వుంటే చాలా బావుండేది... నాదగ్గరే వుండిపోతా వనుకున్నా ... నాకోసం వొచ్చా వనుకున్నా ... గానీ, నన్ను తీసుకుపోగయేందుకు వొస్తావని కల్లో గూడా అనుకోలేదు ... ఛి ఛీ ! నీ మొహం నాకు చూపించకు...వెళ్లు... వెళ్లు...నాకూ్కతురే లేదనుకుంటా .. లేచిపోయిందానివి మళ్ళీ ఏం మొహం పెట్టుకు వొచ్చావ్ ?? సిగ్గులేదూ ?? పో... పోవేం?? నాకు బ్రతుగ్గడవదని నీదగ్గరికి రానా ... ఇంకెప్పుడూ నా దగ్గరికి రాకు... నీతండ్రి చచ్చేడు... నువు లేచిపోయిన్నాడే నా కూతురూ చచ్చింది..."

రవణయ్య వొణుకుతూ మాట్లాడేసి గబగబా స్టేషనులోకి వెళ్ళిపోయేడు.

జానకి నిశ్చేష్టురాలై అలాగే నించుండిపోయింది.